# §IÐøÅË¾4

1. భారత్‌లో ద్రవ్యోల్బణాన్ని దేనిలో వచ్చిన మార్పుల ఆధారంగా లెక్కిస్తారు?

**జ:టోకు ద్రవ్యోల్బణంలో మార్పు**

2. ఒక ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యకరంగా ఉండాలంటే ఎటువంటి ద్రవ్యోల్బణాన్ని నిర్వహించాలి?

**జ:పాకుతున్న ద్రవ్యోల్బణం**

3. టోకు ధరల సూచీ లెక్కించడానికి ఆధారసంవత్సరంగా మొదట ఏ సంవత్సరాన్ని తీసుకున్నారు?

**జ: 1952–53**

4. ద్రవ్యోల్బణం రేటు రుణాత్మకంగా ఉండడం దేన్ని సూచిస్తుంది?

**జ:ధరల తగ్గుదలను**

5. ధరలు స్థిరంగా ఉండటం దేన్ని సూచిస్తుంది? **జ: ద్రవ్యోల్బణ రేటు శూన్యం**

6. 2009లో సగటు వార్షిక ద్రవ్యోల్బణ రేటు?

**జ:7.8 శాతం**

7. ద్రవ్యోల్బణాన్ని లెక్కించడానికి ఏ సంవత్సరాన్ని ఆధార సంవత్సరంగా తీసుకుంటున్నారు?

**జ: 2004–05**

8. వ్యయప్రేరిత ద్రవ్యోల్బణం అంటే?

**జ:ఉత్పత్తి కారకాల ధరలు పెరిగిన కారణంగా ఉత్పత్తి వ్యయాలు పెరిగి, ధరలు పెరగడం**

9. ఎగుమతులు పెరిగినపుడు స్వదేశంలో సప్లై తగ్గి, ధరలు పెరిగి, ద్రవ్యోల్బణం ఏర్పడితే దాన్ని ఏమంటారు?

**జ:విదేశీ వ్యాపార ప్రేరిత ద్రవ్యోల్బణం**

10. ప్రతి ద్రవ్యోల్బణం నివారించడానికి గుణాత్మక సాధనాల్లో భాగంగా కేంద్రబ్యాంకు మార్జిన్ అవసరాలు ఎలా వినియోగిస్తుంది?

**జ:మార్జిన్‌లను తగ్గిస్తుంది**

11. ధరల వార్షిక పెరుగుదల రేటు 2 నుంచి 3 శాతం మధ్య ఉంటే అటువంటి ద్రవ్యోల్బణాన్ని ఏమంటారు?

**జ:పాకుతున్న ద్రవ్యోల్బణం**

12. ద్రవ్యోల్బణం రేటు 6 శాతం నుంచి 10 శాతం వరకు ఉండటాన్ని ఏమంటారు?

**జ:పరుగెత్తే ద్రవ్యోల్బణం**

13. ప్రతి ద్రవ్యోల్బణం అంటే?

**జ:ధరల స్థాయిలో నిరంతర తగ్గుదల లేదా ద్రవ్య విలువలో నిరంతర పెరుగుదల**

SAKSHI

14. ధరలు పెరుగుతున్నప్పుడు ద్రవ్యోల్బణం ఏ విధంగా ఉంటుంది? **జ: ధనాత్మకంగా**

15. డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం అంటే?

**జ:సమష్టి సప్లయ్ కంటే సమష్టి డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు ధరలు పెరుగు తున్న స్థితి**

16. 2004-05 ఆధార సంవత్సరంగా ద్రవ్యోల్బణాన్ని లెక్కించడానికి ప్రస్తుతం ఎన్ని వస్తువులను పరి గణనలోకి తీసుకుంటున్నారు? **జ: 676**

17. ద్రవ్యోల్బణం వల్ల లబ్ధి పొందేవారు?

**జ:రుణగ్రస్తులు**

18. ద్రవ్య సప్లయ్‌లో తగ్గుదల దేనికి దారితీస్తుంది? **జ: ప్రతి ద్రవ్యోల్బణం**

19. ప్రతి ద్రవ్యోల్బణ కాలంలో కేంద్ర బ్యాంకు ద్రవ్య సప్లయ్ పెంపుదలలో భాగంగా బ్యాంక్ రేటును? **జ: తగ్గిస్తుంది**

20. ఆర్థిక వ్యవస్థలో ప్రతి ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడినప్పుడు ధరల స్థాయిని అభిలషణీయ స్థాయి కి పెంచడానికి ప్రభుత్వం అవలంబించే ప్రక్రియను ఏమంటారు?

**జ:ద్రవ్యోల్బణ పంథా (రిఫ్లెక్షన్)**

21. ఇటీవల కాలంలో అతి ద్రవ్యోల్బణం (హైపర్ ఇన్‌ఫ్లేషన్) ఏర్పడిన దేశం?

**జ:జింబాబ్వే**

22. ద్రవ్యోల్బణ కాలంలో ప్రభుత్వం ఏ బడ్జె ట్‌ను ప్రతిపాదిస్తుంది? **జ: మిగులు బడ్జెట్**

23. ప్రభుత్వ జోక్యం లేకుండా ఆర్థిక వ్యవస్థలో ఏర్పడే ద్రవ్యోల్బణాన్ని ఏమంటారు?

**జ:బహిరంగ ద్రవ్యోల్బణం**

24. ఆర్థిక ప్రగతికి సహకరించే ద్రవ్యోల్బణం?

**జ:డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం**

25. ద్రవ్యోల్బణ స్తంభన (స్టాగ్‌ఫ్లేషన్) అంటే?

**జ:ధరల పెరుగుదలతో పాటు ఆర్థిక వృద్ధి క్షీణించడం**

26. ప్రతి ద్రవ్యోల్బణ స్థితి ఏ కాలాల్లో ఏర్పడుతుంది?

**జ:తిరోగమన, ఆర్థిక మాంద్య కాలాల్లో**

27. టోకు ధరల సూచీ మొదటగా బ్రిటిష్ ప్రభుత్వం ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టింది? **జ: 1942**

28. టోకు ధరల సూచీలో అత్యధిక భారాన్ని కలిగి ఉన్న ఉత్పత్తులు?

**జ:పారిశ్రామిక ఉత్పత్తులు**

29. ప్రతి ద్రవ్యోల్బణం ఏర్పడినప్పుడు ప్రభుత్వం ధరల పెరుగుదలకు చేపట్టే చర్యలను ఏమంటారు? **జ: రిఫ్లేషన్**

30. రాష్ట్ర స్థాయి ద్రవ్యోల్బణ రేటును ప్రకటిస్తున్న రాష్ట్రాలు?

**జ:గుజరాత్, కర్నాటక, గోవా, మహారాష్ట్ర**

31. విచక్షణాత్మక వడ్డీరేటు విధానాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు? **జ: 1972**

32. మిశ్రమ ద్రవ్యోల్బణం అంటే?

**జ:డిమాండ్ ప్రేరిత, వ్యయ ప్రేరిత ద్రవ్యో ల్బణం ఒకే కాలంలో సంభవించడం**

33. ద్రవ్య విధానాన్ని మొదట ప్రవేశ పెట్టినవారు? **జ: బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్**

34. ద్రవ్యోల్బణ కాలంలో ప్రజల వాస్తవిక వేతనాలు **జ: తగ్గుతాయి**

35. ద్రవ్యోల్బణం నివారణకు ప్రభుత్వం తన కోశ విధానంలో భాగంగా ఏ చర్యలు తీసుకుంటుంది?

**జ:ప్రత్యక్ష పన్నులు పెంచడం, ప్రభుత్వ వ్యయం తగ్గించడం, స్వదేశీ రుణం పెంచడం**

36. రెపో రేటును ఎవరి సిఫార్సుల మేరకు ప్రవేశపెట్టారు?

**జ:వాఘుల్ వర్కింగ్ గ్రూపు**

37. వ్యాపార చక్రాలు ఏవైపునకు సంబంధిం చిన ఒడిదొడుకులను వివరిస్తాయి?

**జ: డిమాండ్ వైపు ఒడిదొడుకులు**

38. నిర్మాణాత్మక ద్రవ్యోల్బణం అంటే?

**జ:ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్నప్పుడు నిర్మాణాత్మక మార్పుల వల్ల వచ్చే ఆదాయం.**

39. ఉపాధిలో ఏర్పడిన పెరుగుదల ఉత్పత్తిలో సంభవించినపుడు?

**జ:ధరలు పెరిగే స్థితి**

40. మనదేశంలో వడ్డీరేటుకు సంబంధించి బేస్‌రేట్ ప్రారంభమైన సంవత్సరం?

**జ:జూలై 1, 2010**

41. వ్యాపార చక్రాలకు సంబంధించి ఏ దశలో బ్యాంకుల వద్ద నిల్వలు తక్కువగా ఉంటాయి? **జ: ఆర్థిక మాంద్యం**

42. ద్రవ్యోల్బణానికి సప్లై వైపు కారణాలు?

**జ:సహజ వనరుల కొరత, ఉత్పత్తి సాధనాల కొరత, కృత్రిమ కొరత**

43. వ్యాపార కార్య కలాపాలు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు ఆర్థిక వ్యవస్థలో ఏర్పడే నిరుద్యోగిత? **జ: చక్రీయ నిరుద్యోగిత**

44. ద్రవ్యోల్బణానికి డిమాండ్ వైపు కారణాలు?

**జ:లోటు ద్రవ్యం పెరగడం, ప్రభుత్వ వ్యయం పెరుగుదల, నల్ల ధనం పెరుగుదల**

45. ద్రవ్యోల్బణ రేటు 3 నుంచి 5 శాతం వరకు ఉండడాన్ని ఏమంటారు?

**జ:వాకింగ్ ఇన్‌ఫ్లేషన్**

46. ప్రభుత్వ జోక్యంతో ధరలు తగ్గిస్తూ, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడాన్ని ఏమం టారు? **జ: అణచి వేసిన ద్రవ్యోల్బణం**

47. ద్రవ్యోల్బణాన్ని తాత్కాలికంగా ఏ విధంగా నియంత్రించొచ్చు?

**జ:ద్రవ్య సప్లయ్ తగ్గించడం ద్వారా**

48. ఉద్యమ దారులు తమ లాభం తగ్గకుండా ఉండేలా చూడటానికి ధరలు పెంచడం వల్ల ఏర్పడే ద్రవ్యోల్బణాన్ని ఏమంటారు?

**జ:మార్క్ ఆఫ్ ఇన్‌ఫ్లేషన్**

49. ద్రవ్యోల్బణం వల్ల నష్టపోయేవారు?

**జ:స్థిర ఆదాయ వర్గాల ప్రజలు**

50. ద్రవ్యోల్బణ రేటు నియంత్రించడానికి ద్రవ్య విధానాన్ని ప్రధానంగా ప్రవేశపెట్టిన దేశం? **జ: న్యూజిలాండ్**

51. వ్యాపార కార్యకలాపాలు తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు అభివృద్ధి చెందిన దేశాలు ఏ చర్య చేపడతాయి?

**జ:పన్నురేట్లు తగ్గించడంతోపాటు ప్రభుత్వ లోటు పెంచుకుంటాయి.**

52. వేతన స్థాయికి, నిరుద్యోగితకు మధ్య విలోమసంబంధాన్ని తెలిపే రేఖ?

**జ:ఫిలిప్స్ వక్రరేఖ**

53. భారత్‌లో చర వడ్డీరేటుకు ప్రాతిపదిక?

**జ:బేస్ రేటు**

54. భారత్‌లో ధరల పెరుగుదలను ఏ విధమైన చర్యల ద్వారా నియంత్రించొచ్చు?

**జ:బడ్జెట్, ద్రవ్యవిధానం, ఉత్పత్తి పెంపు ద్వారా**

55. ఇటీవల అంతర్జాతీయ చమురు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర బ్యాంకు ఏ విధమైన ద్రవ్య విధానం అవలంభిస్తుంది?

**జ:కఠిన ద్రవ్య విధానం**

56. సహజ నిరుద్యోగిత రేటు వ్యాపార చక్రం ఏ దిశలో ఎక్కువగా ఉంటుంది?

**జ:తిరోగమనం**

57. ప్రతి ద్రవ్యోల్బణకాలంలో ప్రభుత్వం ఏ విధమైన బడ్జెట్ ప్రతిపాదిస్తుంది?

**జ:లోటు బడ్జెట్**

58. ఉత్పత్తి కారకాల ప్రతిఫలాలు పెరిగి ఉత్పత్తి దారుడు తన లాభ శాతం పెంచుకోవడానికి ప్రయత్నించినప్పుడు అమ్మకపు ధరలు పెరిగితే దాన్ని ఏమంటారు?

**జ:లాభ ప్రేరిత ద్రవ్యోల్బణం**

59. వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం ఏర్పడడానికి కారణాలు?

**జ:ముడిచమురు ధరలు పెరగడం, వడ్డీరేటులో పెరుగుదల, ఎగుమతుల ప్రోత్సాహం, దిగుమతుల ప్రత్యామ్నాయీకరణ**

60. టోకు ధరల సూచీ లెక్కింపు పద్ధతిని సవరించడానికి ఏర్పాటైన కమిటీ?

**జ:అభిజిత్ సేన్ గుప్తా కమిటీ**

61. ద్రవ్యోల్బణ స్తంభన అనే భావన వివరించింది? **జ: శామ్యూల్‌సన్**

62. టోకు ధరల సూచీ లెక్కించడానికి వస్తువులను ఏ విధంగా వర్గీకరిస్తారు?

**జ:ప్రాథమిక వస్తువులు, శక్తి వనరులు, పారిశ్రామిక ఉత్పత్తులు**

63. భారత్‌లో రుణాత్మక ద్రవ్యోల్బణ రేటు నమోదైన సంవత్సరం?

**జ:1978 డిసెంబర్**

64. నగదు నిల్వల నిష్పత్తి తక్కువగా ఉన్నప్పుడు ఏ పరిస్థితి ఏర్పడుతుంది?

**జ:ద్రవ్య సరఫరా పెరిగి ద్రవ్యోల్బణ రేటు పెరుగుతుంది.**

65. సంపూర్ణ ద్రవ్యోల్బణాన్ని ఏ దేశాల్లో గుర్తించారు?

**జ:అభివృద్ధి చెందిన**

66. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఆదర్శ ద్రవ్యోల్బణ రేటును ఏ విధంగా వర్ణించొచ్చు?

**జ: 5 నుంచి 6 శాతం**

67. రివర్స్ రిపో రేటును ఎప్పటి నుంచి ప్రారంభించారు? **జ: 1996 నవంబర్ 1**

68. బెంచ్ మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు అంటే?

**జ:వాణిజ్య బ్యాంకులు తమ ముఖ్యమైన ఖాతాదారులకు రుణాలు అందించే వడ్డీరేటు**

69. అవస్థాపితా సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోక పోవడం ఏ దశలో ఉంటుంది?

**జ:తిరోగమన**

SAKSHI